# నేటి నుంచి ఎంసెట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్

హైదరాబాద్, జూన్ 18 (నమస్తే తెలంగాణ): రా ష్ట్రంలో 2026-27 విద్యాసంవత్సరానికి ఇంజినీరిం గ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో అడ్మిషన్లకు తొలి వి డత కౌన్సెలింగ్ నేటి నుంచి ప్రారంభం కానున్నది. ఈనెల 28 వరకు ప్రాసెసింగ్ ఫీజు, స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపింది. 22 నుంచి 29 వరకు సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయనున్నట్టు పేర్కొన్నది. 25 నుంచి జూలై 1వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని, 4 నుంచి సీట్ల కేటాయింపు ఉంటుందని స్పష్టం చేసింది. ఆప్షన్లలో మార్పులు, చేర్పులకు 5నుంచి 7వరకు అవకాశం కల్పించినట్టు వెల్లడించింది. 10లోగా సీట్ల అలాట్‌మెంట్ ప్రొవిజనల్ జాబితాను విడుదల చేస్తామని వివరించింది. 10నుంచి 14వరకు వెబ్‌సైట్ ద్వారా ట్యూషన్ ఫీజు, సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని సూచించింది. పూర్తి వివరాలకు https://tgeapcet.nic.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరింది.

# నేటి నుంచే ఇంజనీరింగ్ కౌన్సెలింగ్

హైదరాబాద్ సిటీ, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫస్టియర్ ప్రవేశాలకు శుక్రవారం నుంచి మొదటి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఎప్‌సెట్- 2026లో ర్యాంకులు పొందిన అభ్యర్థులు శుక్రవారం నుంచి ఈ నెల 28వరకు ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. స్లాట్ బుకింగ్ చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 2 నుంచి 29 వరకు ధ్రువపత్రాల వెరిఫికేషన్ ప్రక్రియ ఉంటుంది. జూన్ 25 నుంచి జూలై 1వరకు వెబ్ ఆప్షన్లను ఇచ్చుకోవచ్చు. మాక్ సీట్ల కేటాయింపు జూలై 4న ఉంటుంది. అలాట్‌మెంట్ నచ్చని వారు జూలై 5 నుంచి 7లోగా ఆప్షన్లను మార్చుకునే అవకాశం కల్పించారు. జూలై 10లోగా తొలిదశ సీట్ల కేటాయింపులను ప్రకటించనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు జూలై 14లోగా సంబంధిత కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాలని సాంకేతిక విద్యామండలి అధికారులు పేర్కొన్నారు.

# నేటి నుంచి ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

- రాష్ట్రవ్యాప్తంగా 37 సహాయ కేంద్రాలు
- కొత్తగా హుస్నాబాద్ ఇంజినీరింగ్ కళాశాలలో సెంటర్

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి కౌన్సెలింగ్ ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. విద్యార్థులు ఈ నెల 19వ తేదీ నుంచి స్లాట్ బుక్ చేసుకోవచ్చు. 22వ తేదీ నుంచి పది, ఇంటర్ విద్యార్హత, కుల, ఆదాయ ధ్రువ పత్రాల పరిశీలనకు హాజరు కావాలి. దీనికోసం రాష్ట్ర వ్యాప్తంగా 37 హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈసారి కొత్తగా శాతవాహన వర్సిటీ పరిధి లోని హుస్నాబాద్ ఇంజినీరింగ్ కళాశాలలో సైతం సెంటర్‌ను కేటాయించినట్లు ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. ధ్రువపత్రాల పరిశీలన పూర్తయితేనే కన్వీనర్ కోటాలో కౌన్సెలింగ్ ద్వారా సీటు కోసం పోటీపడేందుకు అవకాశం ఉంటుంది. 25వ తేదీ నుంచి విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న కళాశాలలు, కోర్సులను ఎంచుకునేందుకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు.

### ఇదీ షెడ్యూల్...

- జూన్ 19–28: ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడం
- 22–29: ధ్రువపత్రాల పరిశీలన
- జూన్ 25–జులై 1: వెబ్ ఆప్షన్ల ఎంపిక
- జులై 4వ తేదీలోపు: మాక్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు
- జులై 5–7: అవసరమైతే వెబ్ ఆప్షన్లు మార్చుకోవడం.. లేదంటే మాక్ కౌన్సెలింగ్ ఆప్షన్లే ఫైనల్
- జులై 10లోపు: మొదటి విడత సీట్ల కేటాయింపు

### 24వ తేదీ నాటికి స్పష్టత..

ఈసారి ఎప్‌సెట్ ఇంజినీరింగ్ పరీక్షలో కనీస అర్హత మార్కులు సాధించిన వారు 1,44,704 మంది. సాధారణంగా ప్రతి ఏటా 90 వేల నుంచి 95 వేల మంది కౌన్సెలింగ్‌కు హాజరవుతుండగా దాదాపు 80 వేల మంది సీట్లు పొందుతున్నారు. గత ఏడాది కన్వీనర్ కోటా కింద సుమారు 92 వేల సీట్లు ఉండనున్నాయి. సీట్ల పూర్తి వివరాలు ఈ నెల 24వ తేదీ నాటికి తేలనుంది.

### వార్షికాదాయం రూ.2.50 లక్షల లోపు ఉంటేనే ఫీజు రీయింబర్స్‌మెంట్

కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.50 లక్షల లోపు ఉంటేనే ప్రభుత్వం ఏ విద్యార్థికైనా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తుంది. తహసీల్దారు ఇచ్చిన తాజా ఆదాయ సర్టిఫికెట్‌ను ధ్రువపత్రాల పరిశీలన సందర్భంగా అధికారులకు సమర్పిస్తేనే బోధనా రుసుములు పొందేందుకు విద్యార్థులు అర్హులు. గ్రామీణ, పట్టణ, నగర.. అన్ని ప్రాంతాలవారికీ ఇదే నిబంధన వర్తించనుంది. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఫీజు ఎంత ఉన్నా ఆ మొత్తాన్ని ప్రభుత్వమే రీయింబర్స్‌మెంట్ ద్వారా చెల్లిస్తుంది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని జూనియర్ కళాశాలల్లో ఇంటర్ చదివి, ఎప్‌సెట్‌లో ర్యాంకు సాధించిన వారికి కూడా పూర్తి బోధనా రుసుములను ప్రభుత్వమే చెల్లిస్తుంది. 10 వేలలోపు ర్యాంకు పొందిన వారికి మాత్రమే సామాజికవర్గాలతో సంబంధం లేకుండా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తుంది.

# నేటి నుంచి ఈఏపీసెట్ కౌన్సెలింగ్

- ప్రారంభం కానున్న మొదటి విడత ప్రవేశాల ప్రక్రియ
- జులై 10న తొలి విడత ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆంధ్రప్రభ** : రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించి టీజీ ఈఏపీసెట్ -2026 మొదటి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్, అడ్మిషన్ల కన్వీనర్ ఎ. శ్రీదేవసేన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కౌన్సెలింగ్‌లో పాల్గొనే విద్యార్థులు జూన్ 19 నుండి జూన్ 28వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి, ధ్రువపత్రాల పరిశీలన కోసం హెల్ప్ లైన్ కేంద్రాన్ని, తేదీని సమయాన్ని ఎంచుకోవాల్సి ఉంటుందని కన్వీనర్ తెలిపారు. ధ్రువపత్రాల పరిశీలన కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం 37 హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని మాసాబ్ ట్యాంక్ పాలిటెక్నిక్, జేఎన్టీయూ కూకట్‌పల్లితో పాటు అన్ని జిల్లాల్లోని ప్రధాన ప్రభుత్వ పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల్లో ఈ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు ముందుగా స్లాట్ బుక్ చేసుకుని నిర్ణీత సమయంలోనే వెరిఫికేషన్‌కు హాజరుకావాలని అధికారులు కోరారు. విద్యార్థులు తమకు నచ్చిన కాలేజీ, కోర్సులో సీటు సాధించాలంటే వీలైనన్ని ఎక్కువ సంఖ్యలో వెబ్ ఆప్షన్లను నమోదు చేయాలని కమిషనర్ సూచించారు. ధ్రువపత్రాల పరిశీలన త్వరగా పూర్తి చేసుకున్న వారికి ఆప్షన్లు ఇచ్చుకోవడానికి ఎక్కువ సమయం లభిస్తుందని తెలిపారు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌ను చూడాలని సూచించారు.

### ముఖ్యమైన షెడ్యూల్

**జూన్ 19 - 28: ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, స్లాట్ బుకింగ్ ప్రారంభం**
**జూన్ 22 - 29: ఎంచుకున్న కేంద్రాల్లో ధ్రువపత్రాల పరిశీలన**
**జూన్ 25 - జూలై 01: వెబ్ ఆప్షన్ల నమోదు (కళాశాలల ఎంపిక)**
**జూలై 10: మొదటి విడత సీట్ల కేటాయింపు**
**జూలై 10 - 14: ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్, ట్యూషన్ ఫీజు చెల్లింపు.**